## ప్రజలు అమరావతి అంటే..
## గొడ్డలి పార్టీ మావిగన్ అంటోంది

-మొదటిపేజీ తరువాయి

జొన్నగిరిలో గోల్డ్ ఫీల్డ్స్ ప్రారంభించినట్లే కుప్పంలోనూ బంగారు గనులు ఉన్నాయని చెబుతున్నారని, సాంకేతిక పరిజ్ఞానంతో వాటిని అందుబాటులోకి తీసుకొచ్చి స్వర్ణ కుప్పానికి నాంది పలుకుతామని ప్రకటించారు. టీటీడీ నిధులతో రూ.34 కోట్లు ఖర్చు చేసి కుప్పంలోని దేవాలయాలను అభివద్ధి చేస్తామని చెప్పారు. సీమలో ఫ్యాక్షన్‌రాజకీయాలకు కాలం చెల్లిందని, ఇప్పుడు అభివద్ధే అజెండాగా మారిందన్నారు. ప్రజల విషయంలో తాను సౌమ్యుడినేనని, కానీ సంఘ విద్రోహ శక్తుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ మునిరత్నం, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## చంద్రన్న పాలనలోవిద్యా రంగానికి పెద్దపీట

-మొదటిపేజీ తరువాయి

సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొంటూ, ఖ+దీఎలు, గురుకులాలను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. విద్యార్థుల భద్రత కోసం సీసీ కెమెరాలు, నిరంతర విద్యుత్ కోసం ఇన్వర్టర్లు, నాణ్యమైన సన్నబియ్యంతో కూడిన భోజనం వంటి సౌకర్యాలను కల్పించామని చెప్పారు.అలాగే ప్రతి విద్యార్థికి సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో స్కూల్ కిట్లను అందజేస్తున్నామని, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటోందని మంత్రి సవిత పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గ్లోబల్ చిప్ హబ్‌గా భారత్

భారత్‌ను ప్రపంచ సెమీకండక్టర్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా మరో కీలక అడుగు పడింది. గుజరాత్‌లోని సనంద్‌లో ఏర్పాటు చేసిన జ+ సెమీ అవుట్‌సోర్స్డ్ సెమీకండక్టర్ అసెంబ్లీ అండ్ టెస్ట్ ప్లాంట్‌ను ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సెమీ కండక్టర్ రంగం 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమంలో తదుపరి దశ (నెక్స్ట్ ఫేజ్) అని పేర్కొన్నారు. దేశంలో పూర్తి ఎలక్ట్రానిక్స్ వాల్యూ చైన్‌ను నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ గుజరాత్ ప్లాంట్‌లో ప్రతి ఏడాది 20 కోట్ల చిప్‌ల ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రధాని తెలిపారు. ఈ లక్ష్యాన్ని సంస్థ త్వరలోనే చేరుకుంటుందనే పూర్తి విశ్వాసం తనకు ఉందన్నారు. 'సెమికాన్ ఇండియా కార్యక్రమం వేగంగా ముందుకు సాగుతోంది. స్టెప్ బై స్టెప్.. బ్రిక్ బై బ్రిక్.. ఇప్పుడు చిప్ బై చిప్‌గా భారత్ ముందుకు సాగుతోంది. దేశంలో ఏడాదికి 50 కోట్ల చిప్‌ల ఉత్పత్తి లక్ష్యాన్ని కూడా త్వరలోనే సాధిస్తామని నమ్ముతున్నాను' అని మోదీ అన్నారు.

**ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మొబైల్ తయారీ దేశంగా భారత్**

ఈ సందర్భంగా గత పదేళ్లలో ఎలక్ట్రానిక్స్ రంగంలో భారత్ సాధించిన పురోగతిని ప్రధాని వివరించారు. ప్రపంచంలోనే భారత్ ఇప్పుడు రెండో అతిపెద్ద మొబైల్ తయారీ దేశంగా నిలిచిందన్నారు. మొబైల్ ఎగుమతుల్లో కూడా రెండో స్థానంలో ఉందని, 2014తో పోలిస్తే దేశీయ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి దాదాపు 7 రెట్లు పెరిగిందన్నారు. ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు సుమారు 11 రెట్లు పెరిగినట్లు తెలిపారు.

**ఫినిష్డ్ ప్రొడక్ట్స్ నుంచి సెమీకండక్టర్ల వరకు**

సెమీ కండక్టర్ రంగంలో ఈ అభివృద్ధి ఒక్కరోజులో సాధ్యపడలేదని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. గత పదేళ్లుగా ఎలక్ట్రానిక్స్ రంగంలో చేపట్టిన సంస్కరణల ఫలితమే నేటి విజయం అని పేర్కొన్నారు. 'ముందుగా ఫినిష్డ్ ప్రొడక్ట్స్.. తర్వాత కాంపోనెంట్స్.. ఇప్పుడు సెమీకండక్టర్ల దశకు చేరుకున్నాం. అంటే పూర్తి ఎలక్ట్రానిక్స్ వాల్యూ చైన్ భారత్‌లోనే ఏర్పడుతుంది. అది నిర్మించడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. వికసిత్ భారత్ నిర్మాణానికి ఇదే రోడ్ మ్యాప్. ఇదే మేక్ ఇన్ ఇండియా తదుపరి దశ' అని మోదీ అన్నారు. ఐదేళ్ల కిందటే భారత్‌ను ప్రపంచ సెమీ కండక్టర్ హబ్‌గా తీర్చిదిద్దాలని సంకల్పించామని ప్రధాని గుర్తు చేశారు.

**చిప్ ప్యాకేజింగ్ ఉత్పత్తి ప్రారంభం కావడం చరిత్రాత్మక ఘట్టం: మోదీ**

డిజైన్ ఇన్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా మంత్రంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని, దేశంలోని మూడో సెమీ కండక్టర్ ప్లాంట్‌లో ఇప్పుడు వాణిజ్య పరంగా చిప్ ప్యాకేజింగ్ ప్రారంభం కావడం కీలక మైలురాయి, చారిత్రాత్మక ఘట్టంగా అభివర్ణించారు. ఈ ప్లాంట్‌కు 2024లో తాను శంకుస్థాపన చేశానని, 2025 ఆగస్టులో టెస్టింగ్ చిప్ పనులు ప్రారంభమయ్యాయని చెప్పిన మోదీ ఇప్పుడు పూర్తి స్థాయి కార్యకలాపాలు ప్రారంభమయ్యాయని వ్యాఖ్యానించారు. శంకుస్థాపన నుంచి ఉత్పత్తి దశకు చేరుకోవడం వెనుక సంస్థ బృందం, ఇంజినీర్లు, సాంకేతిక నిపుణుల కృషి ఎంతో ఉందని వారిని అభినందించారు.

**భారత్- జపాన్- థాయిలాండ్ భాగస్వామ్యానికి నిదర్శనం**

గుజరాత్‌లోని ఈ జ+ సెమీ ప్లాంట్ కేవలం వ్యాపార కేంద్రం మాత్రమే కాదని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. భారత్, జపాన్, థాయిలాండ్ దేశాల పరిశ్రమల మధ్య ఏర్పడిన సాంకేతిక సహకారం, పరస్పర విశ్వాసం, భాగస్వామ్యానికి నిదర్శనం అని అన్నారు. ఈ భాగస్వామ్యం భారత సెమీకండక్టర్ రంగానికి మరింత ఊతం అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక భారత్‌లో సెమీ కండక్టర్ రంగాన్ని బలోపేతం చేయడం ద్వారా ఎలక్ట్రానిక్ దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుంది. దేశీయ తయారీ సామర్థ్యాన్ని పెంచడం ద్వారా భారీ స్థాయిలో ఉపాధి అవకాశాలు కల్పించడం కూడా లక్ష్యంగా ఉంది. ఇంకా దీని ద్వారా గ్లోబల్ చిప్ సప్లై చైన్‌లో భారత్ కీలక పాత్ర పోషించే స్థాయికి చేరుతుందని భావిస్తున్నారు.

## మధ్యవర్తిత్వంలో పాకిస్థాన్‌తో పోలిక

పశ్చిమాసియా వివాదంలో మధ్యవర్తిత్వానికి సంబంధించి భారత్‌ను పాకిస్థాన్‌తో పోల్చడం సరికాదని, అది అత్యంత అహేతుకమైన పోలిక అని చైనాలోని భారత రాయబారి విక్రమ్ దొరైస్వామి స్పష్టం చేశారు. ప్రతి దేశం తన జాతీయ ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకునే నిర్ణయాలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. శనివారం బీజింగ్‌లోని ఓ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన 14వ ప్రపంచ శాంతి ఫోరంలో విక్రమ్ దొరైస్వామి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఓ చైనా జర్నలిస్టు, పశ్చిమాసియాలో ఇరాన్-అమెరికా మధ్య ఉద్రిక్తతల నెలకొన్న తరుణంలో పాకిస్థాన్ మధ్యవర్తిత్వ ప్రయత్నాలు చేస్తోందని, ఈ విషయంలో భారత్ పాత్ర ఏమిటని ప్రశ్నించారు. దీనికి దొరైస్వామి సూటిగా సమాధానమిచ్చారు. "భారత్‌ను పాకిస్థాన్‌తో పోల్చడం కొంత అన్యాయమైన విషయం. ఇరు దేశాల ఆర్థిక వ్యవస్థలను పరిశీలిస్తేనే మీకు వాస్తవాలు అర్థమవుతాయి" అని ఆయన వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ వ్యవస్థలో ఏ దేశం ఎలాంటి పాత్ర పోషిస్తోందన్న అంశం ఆధారంగానే వాటిని అంచనా వేయాలని సూచించారు. పశ్చిమాసియా వివాదంలో ఇప్పటికే పలు దేశాలు మధ్యవర్తిత్వానికి ప్రయత్నిస్తున్నాయని, ఈ రద్దీలో తాము చేరడం వల్ల ప్రత్యేకంగా ప్రయోజనం ఏమీ ఉండదని దొరైస్వామి అభిప్రాయపడ్డారు. గతంలో భారత్ ఇటువంటి పాత్రలు పోషించినప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల్లో దీనివల్ల ఆశించిన ఫలితంఉండదని స్పష్టం చేశారు. పశ్చిమాసియా, ఉక్రెయిన్ వంటి అంతర్జాతీయ సంక్షోభాల పరిష్కారంలో చైనా కూడా మధ్యవర్తిత్వానికి చొరవ చూపలేదన్న విషయాన్ని ఆయన పరోక్షంగా గుర్తుచేశారు. అగ్ర దేశాలు తమ వ్యూహాత్మక ప్రయోజనాలకు అనుగుణంగానే ఇటువంటి నిర్ణయాలు తీసుకుంటాయని ఆయన వివరించారు.

## ట్రిపుల్ ఇంజిన్ సర్కార్

బీజేపీ ప్రభుత్వంపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. దేశంలో "ట్రిపుల్ ఇంజిన్ ప్రభుత్వం" పేరుతో పాలన సాగుతున్నప్పటికీ, వాస్తవానికి "ఓటు చోరీ, సీటు చోరీ, డొనేషన్ చోరీ" జరుగుతోందని ఆరోపించారు. ప్రజాస్వామ్య సంస్థలను బలహీనపరిచేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించిన ఆయన, రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం చేపట్టిన "ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై తమకు ఉన్న ఆందోళనలను తెలియజేస్తూ భారత ప్రధాన న్యాయమూర్తికి లేఖ పంపినట్లు జైరాం రమేశ్? తెలిపారు. ఎన్నికల సంఘం పక్షపాత ధోరణితో వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజల విశ్వాసం దెబ్బతింటోందని ఆయన వ్యాఖ్యానించారు.

"ఎస్‌ఐఆర్ ప్రక్రియకు సంబంధించి మాకు ఉన్న నిర్దిష్ట ఆందోళనలను ప్రధాన

# అతిపెద్ద ఇంధన సంక్షోభాన్ని అధిగమించాం

చురుకైన విధానాలు, విభిన్న ఇంధన వనరులు, బలమైన దౌత్య సంబంధాల ద్వారా ప్రపంచంలోనే అతిపెద్ద ఇంధన సంక్షోభాల్లో ఒకదానిని భారత్ విజయవంతంగా అధిగమించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. సరైన సమయంలో తీసుకున్న నిర్ణయాలతో దేశ ప్రజలపై కనీస భారం పడేలా చర్యలు చేపట్టామని చెప్పారు. ఎన్ని సవాళ్లు ఎదురైనా నవభారత్ తన సంకల్పం నుంచి వెనక్కి తగ్గదని స్పష్టం చేశారు. రాజస్థాన్‌లోని బలోత్రా జిల్లా పచ్‌పద్రలో దేశంలోనే మొట్టమొదటి గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ రిఫైనరీ-కమ్-పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌ను ప్రధాని నరేంద్ర మోదీ శనివారం జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా రిఫైనరీ కాంప్లెక్స్‌ను పరిశీలించిన ఆయన, రిమోట్ బటన్ నొక్కి ప్రాజెక్టును ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితుల కారణంగా 21వ శతాబ్దంలోనే అతిపెద్ద ఇంధన సంక్షోభాల్లో ఒకటి ఏర్పడిందని ప్రధాని పేర్కొన్నారు. అనేక దేశాలు ఇంధన కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాయని చెప్పారు. అయితే భారత్ పరిస్థితులను ముందుగానే అంచనా వేసి సరైన వ్యూహంతో ముందుకెళ్లిందని తెలిపారు.

**రూ.75 వేల కోట్లకు పైగా నష్టాలను!**

సంక్షోభానికి ముందు భారత్ సుమారు 25 నుంచి 26 దేశాల నుంచి ఇంధనాన్ని దిగుమతి చేసుకునేదని మోదీ చెప్పారు. పరిస్థితులు మారిన తర్వాత దిగుమతుల కోసం 40కి పైగా దేశాలతో సంబంధాలను విస్తరించినట్లు తెలిపారు. భారత దౌత్య బలాన్ని సమర్థంగా ఉపయోగించుకోవడం ద్వారా ఇంధన సంక్షోభం నుంచి దేశాన్ని బయటపడేశామని పేర్కొన్నారు. అంతర్జాతీయంగా ఇంధన ధరలు పెరగడం వల్ల ఏప్రిల్ నుంచి జూన్ మధ్య చమురు సంస్థలు రూ.75 వేల కోట్లకు పైగా నష్టాలను ఎదుర్కొన్నాయని ప్రధాని వెల్లడించారు. అయినప్పటికీ ఆ భారాన్ని పూర్తిగా ప్రజలపై మోపకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని చెప్పారు. లీటర్‌పై రూ.10 చొప్పున ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించి సామాన్యులపై అదనపు భారం పడకుండా చూశామని వివరించారు. ఇంధన సంక్షోభ సమయంలో భారత్ విఫలమవుతుందని కొందరు భావించారని మోదీ విమర్శించారు. దేశంలో అనేక రకాల వదంతులు వ్యాప్తి చేసి ప్రజలను రెచ్చగొట్టేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. అయితే వారి ప్రయత్నాలు ఫలించలేదని చెప్పారు. భారత్ విఫలమవుతుందని అంచనాలు వేసిన వారు ఇప్పుడు నిరాశలో ఉన్నారని



వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద రిఫైనింగ్ సామర్థ్యం కలిగిన దేశంగా భారత్ అవతరించిందని ప్రధాని తెలిపారు. ఇంధన భద్రతను మరింత బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం దీర్ఘకాలిక ప్రణాళికలతో ముందుకెళ్తోందని చెప్పారు. స్వాభిమానం నిలవాలంటే వ్యక్తి అయినా, దేశమైనా స్వావలంబన సాధించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు.

**ఆర్థిక వ్యవస్థ రూపురేఖలను మార్చివేస్తుందని!**


పచ్‌పద్రలో ప్రారంభించిన గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ రిఫైనరీ-కమ్-పెట్రోకెమికల్ కాంప్లెక్స్ దేశ ఇంధన రంగంలో చారిత్రక మైలురాయి అని ప్రధాని అభివర్ణించారు. రాజస్థాన్‌లో ఏర్పాటు చేసిన తొలి రిఫైనరీ కూడా ఇదేనని తెలిపారు. దేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ రిఫైనరీ-కమ్-పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌లలో ఒకటిగా ఇది నిలుస్తుందని చెప్పారు. ఈ ప్రాజెక్టు పశ్చిమ రాజస్థాన్ ఆర్థిక వ్యవస్థ రూపురేఖలను మార్చివేస్తుందని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. దేశ ఇంధన భద్రతను బలోపేతం చేయడంతో పాటు రాజస్థాన్ స్వావలంబన సాధించేందుకు ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని పేర్కొన్నారు. అభివృద్ధి ప్రాజెక్టుల విషయంలో గత ప్రభుత్వాలు కేవలం శంకుస్థాపనలకే పరిమితమయ్యేవని ప్రధాని విమర్శించారు. శిలాఫలకాలు వేసిన తర్వాత ప్రాజెక్టులను ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉంచేవారని ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వాల పనితీరు అందుకు పూర్తి భిన్నంగా ఉంటుందని చెప్పారు. ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయడంతో బాధ్యత ముగిసిందని భావించకుండా వాటిని సకాలంలో పూర్తి చేసేందుకు రాత్రింబవళ్లు శ్రమిస్తామని తెలిపారు. ఇటీవల రిఫైనరీ ప్రాజెక్టు ప్రాంతంలో జరిగిన ప్రమాదాన్ని ప్రస్తావించిన ప్రధాని, ఆ తర్వాత మిగిలిన పనులను వేగంగా పూర్తి చేసిన కార్మికులు, అధికారులను అభినందించారు. ఎంత పెద్ద సవాలు ఎదురైనా నవభారత్ తన సంకల్పం నుంచి వెనక్కి తగ్గదని వారు నిరూపించారని ప్రశంసించారు. పచ్‌పద్ర కార్యక్రమంలో భాగంగా సుమారు రూ.1.06 లక్షల కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. పెట్రోకెమికల్స్, పట్టణ రవాణా, రైల్వేలు, జాతీయ రహదారులు, పునరుత్పాదక ఇంధనం, విద్యుత్ పంపిణీ తదితర రంగాలకు ఈ ప్రాజెక్టులు సంబంధించినవి. వీటిలో రూ.13 వేల కోట్లకు పైగా వ్యయంతో చేపట్టనున్న జైపూర్ మెట్రో రైలు ప్రాజెక్టు ఫేజ్-2 కీలకంగా ఉంది. ఈ ప్రాజెక్టుకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. రాజస్థాన్ అభివృద్ధికి కొత్త ప్రాజెక్టులు మరింత వేగాన్ని అందిస్తాయని పేర్కొన్నారు.

**సుమారు రూ.480 కోట్ల వ్యయంతో**

అంతకుముందు జోధ్‌పూర్‌లో నూతనంగా నిర్మించిన విమానాశ్రయ టెర్మినల్ భవనాన్ని ప్రధాని ప్రారంభించారు. సుమారు రూ.480 కోట్ల వ్యయంతో ఈ టెర్మినల్‌ను నిర్మించారు. 23 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మించిన ఈ భవనం ద్వారా ఏడాదికి 20 లక్షల మంది ప్రయాణికులకు సేవలు అందించవచ్చు. రాజస్థాన్ సంప్రదాయ కళాకృతులు, ఆధునిక సదుపాయాల మేళవింపుగా టెర్మినల్‌ను తీర్చిదిద్దారు. దీనివల్ల మార్వార్ ప్రాంతంలో పర్యటకం, వాణిజ్యం, ఉపాధికి కొత్త అవకాశాలు లభిస్తాయని ప్రధాని తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రాంతీయ వాయు మార్గాల అనుసంధానాన్ని మరింత మెరుగుపరిచేందుకు 'సవరించిన ఉడాన్ పథకాన్ని' కూడా ప్రధాని ప్రారంభించారు. రాబోయే పదేళ్ల కోసం ఈ పథకం కింద రూ.28,840 కోట్లను కేటాయించారు. కొత్తగా 100 ఎయిర్‌డ్రోమ్‌లు, 200 హెలిప్యాడ్‌లను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రాజస్థాన్ ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో ఉద్యోగాలకు ఎంపికైన సుమారు 54 వేల మందికి నియామక పత్రాలు అందించినట్లు ప్రధాని తెలిపారు. వారికి అభినందనలు తెలియజేశారు. రాజస్థాన్ ప్రజలకు తాను రుణపడి ఉన్నానని పేర్కొన్న మోదీ.. ఆ రాష్ట్రంలోని ప్రతి అణువు స్వాభిమానం ప్రాధాన్యాన్ని నేర్పిందని చెప్పారు. స్వావలంబనతోనే స్వాభిమానాన్ని నిలబెట్టుకోవచ్చని, కొత్త ప్రాజెక్టులతో రాజస్థాన్‌తో పాటు దేశ అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు.

# పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు తేదీలు ఖరారు

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. జూలై 20 నుంచి ఆగస్టు 13 వరకు ఉభయసభల సమావేశాలు నిర్వహించనున్నారు. మొత్తం 25 రోజుల వ్యవధిలో 19 రోజులపాటు సభా కార్యకలాపాలు కొనసాగనున్నాయి. కేంద్ర ప్రభుత్వ సిఫార్సు మేరకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పార్లమెంట్ ఉభయసభల సమావేశాలకు ఆమోదం తెలిపారు. కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు శనివారం ఆ విషయాన్ని వెల్లడించారు. వర్షాకాల సమావేశాల తేదీలను కిరణ్ రిజిజు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వ సిఫార్సు మేరకు 2026 పార్లమెంట్ వర్షాకాల సమావేశాల నిర్వహణకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదం తెలిపారని పేర్కొన్నారు. జులై 20న ప్రారంభమయ్యే సమావేశాలు ఆగస్టు 13 వరకు కొనసాగుతాయని తెలిపారు. జాతీయ ప్రాధాన్యం కలిగిన అంశాలపై అర్థవంతమైన చర్చలు, సంభాషణలు, నిర్ణయాలకు ఈ సమావేశాలు వేదికగా నిలుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈసారి పార్లమెంట్ సమావేశాలు రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇటీవల జరిగిన పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత తొలిసారిగా ఉభయసభలు సమావేశం కానున్నాయి. బంగాల్, అసోం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో అధికార భారతీయ జనతా పార్టీ విజయాలు సాధించిన నేపథ్యంలో పార్లమెంట్ సమావేశాలపై ఆసక్తి నెలకొంది. మారిన రాజకీయ సమీకరణాల ప్రభావం ఉభయసభల కార్యకలాపాలపై కనిపించే అవకాశం ఉంది. తృణమూల్ కాంగ్రెస్, శివసేన (యూబీటీ) పార్టీల్లో చోటుచేసుకున్న పరిణామాలు సైతం వర్షాకాల సమావేశాల్లో చర్చనీయాంశంగా మారనున్నాయి. తమను ప్రత్యేక గ్రూపులుగా గుర్తించాలని కోరుతూ 20 మంది తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు, ఆరుగురు శివసేన (యూబీటీ) ఎంపీలు చేసిన విజ్ఞప్తులపై లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. దీంతో స్పీకర్ తీసుకునే నిర్ణయంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. మరోవైపు రాజ్యసభలోనూ రాజకీయ సమీకరణాలు మారాయి. కొత్తగా



ఎన్నికైన, తిరిగి ఎన్నికైన ఎంపీలు ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత అధికార ఎన్డీయేకు సంఖ్యాబలం మరింత అనుకూలంగా మారింది. రాజ్యసభకు చెందిన ముగ్గురు తృణమూల్ కాంగ్రెస్ రెబల్ ఎంపీలు రాజీనామా చేయడంతో ఆయా స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. వీటి ఫలితాలతో ఎగువ సభలో బీజేపీ మరింత బలం పెంచుకునే అవకాశం ఉందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి.


ఈసారి వర్షాకాల సమావేశాల్లో పలు కీలక బిల్లులు చర్చకు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా 130వ రాజ్యాంగ సవరణ బిల్లుపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ నివేదిక ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ బిల్లును పరిశీలిస్తున్న జేపీసీ జూలై 17న సమావేశమై తన నివేదికను ఆమోదించే అవకాశం ఉన్నట్లు సమాచారం. అనంతరం నివేదికను పార్లమెంట్ పరిశీలనకు సమర్పించనున్నారు. తీవ్రమైన నేరాలకు సంబంధించిన కేసుల్లో ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, కేంద్ర లేదా రాష్ట్ర మంత్రులు అరెస్టై వరుసగా 30 రోజులపాటు జ్యుడీషియల్ కస్టడీలో ఉంటే వారిని పదవి నుంచి స్వయంచాలకంగా తొలగించాలనే ప్రతిపాదన ఈ బిల్లులో ఉన్నట్లు సమాచారం. ఈ నిబంధనపై ఇప్పటికే తీవ్ర రాజకీయ చర్చ జరుగుతోంది.

ప్రజాప్రతినిధులు, ఉన్నత పదవుల్లో ఉన్నవారి జవాబుదారీతనాన్ని పెంచేందుకు ఈ నిబంధన ఉపయోగపడుతుందని బిల్లుకు మద్దతు ఇస్తున్నవారు చెబుతున్నారు. అయితే రాజకీయ కక్ష సాధింపు చర్యలకు దీనిని ఉపయోగించుకునే ప్రమాదం ఉందని ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. దర్యాప్తు సంస్థలను ఉపయోగించి రాజకీయ ప్రత్యర్థులను అరెస్టు చేయడం ద్వారా ఎన్నికైన ప్రభుత్వాలను అస్థిరపరిచే అవకాశం ఉంటుందని హెచ్చరిస్తున్నాయి.

ఈ నేపథ్యంలో వివాదాస్పద నిబంధనను పూర్తిగా తొలగించే అవకాశం లేదని తెలుస్తోంది. అయితే రాజకీయ కక్ష సాధింపు చర్యలు, ఉద్దేశపూర్వక కేసుల నుంచి రక్షణ కల్పించేలా కొన్ని భద్రతా చర్యలను జేపీసీ తన నివేదికలో సూచించే అవకాశం ఉన్నట్లు సమాచారం. జులై 17న జరిగే సమావేశంలో నివేదికకు తుది రూపం ఇచ్చి ఆమోదించనున్నట్లు తెలుస్తోంది. గత పార్లమెంట్ సమావేశాల్లో ఎదురైన పరిణామాల నేపథ్యంలో అధికార ఎన్డీయే ఈసారి వ్యూహాత్మకంగా ముందుకు వెళ్లే అవకాశం ఉంది. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ల అమలు, లోక్‌సభ స్థానాల సంఖ్య పెంపునకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లు గత సమావేశాల్లో దిగువ సభలో ఆమోదం పొందలేదు. దీంతో బిల్లులో మార్పులు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. అన్ని రాష్ట్రాల్లో లోక్‌సభ స్థానాలను ఒకే విధంగా 50 శాతం పెంచే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. జనాభా ప్రాతిపదికన లోక్‌సభ స్థానాల సంఖ్యను పెంచే ప్రతిపాదనపై దక్షిణాది రాష్ట్రాల రాజకీయ పార్టీలు ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో ఈ అంశం కీలకంగా మారింది. మరోవైపు ప్రభుత్వాన్ని పలు అంశాలపై నిలదీసేందుకు ప్రతిపక్ష పార్టీలు సిద్ధమవుతున్నాయి. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా భారత సైనికుల ప్రాణనష్టానికి సంబంధించిన అంశంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సభను తప్పుదోవ పట్టించారని కాంగ్రెస్ ఆరోపించింది. ఈ వ్యవహారంలో ఆయనపై సభా హక్కుల ఉల్లంఘన చర్యలు చేపట్టాలనే డిమాండ్‌ను వర్షాకాల సమావేశాల్లో ప్రతిపక్షం ప్రస్తావించే అవకాశం ఉంది.

# 23 మందిని ఉగ్రవాదులుగా ప్రకటించిన కేంద్రం!

పాకిస్థాన్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న 23 మందిని చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం (యూఏపీఏ) కింద ఉగ్రవాదులుగా కేంద్రం ప్రకటించింది. వీరిలో జైష్-ఎ-మహ్మద్ (జేఈఎం), లష్కరే తోయిబా (ఎల్‌ఈటీ)తో పాటు వాటి అనుబంధ సంస్థలకు చెందిన కీలక నేతలు ఉన్నారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం ఉగ్రదాడులు, ఉగ్రవాదుల నియామకం, నిధుల సమీకరణ, ఆయుధాల అక్రమ రవాణా, సరిహద్దు చొరబాట్లు, ఉగ్ర సంస్థలకు సహకారం వంటి కార్యకలాపాల్లో వీరు పాల్గొంటున్నట్లు పేర్కొంది. ఈ 23 మందిలో 17 మంది పాకిస్థాన్ పౌరులు, ఆరుగురు భారతీయులు ఉన్నారు. ప్రస్తుతం వీరంతా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే) నుంచి ఉగ్ర కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని కేంద్రం తెలిపింది. ఈ జాబితాలో జైష్‌కు చెందిన మసూద్ ఇల్యాస్ కశ్మీరీ, మొహమ్మద్ ముసద్దిక్, ముఫ్తీ మహ్మద్ అస్గర్ ఖాన్, అబ్దుల్లా జెహాదీ వంటి కీలక నేతలు ఉన్నారు. వీరు ఉగ్రవాదుల శిక్షణ, నియామకం, భారత్‌లోకి చొరబాట్లు, దాడుల ప్రణాళికలో కీలక పాత్ర పోషించినట్లు కేంద్రం ఆరోపించింది. 2022 సుంజ్వాన్ దాడి, 2016 నాగ్రోటా



ఆర్మీ క్యాంప్‌పై దాడులతోనూ వీరికి సంబంధాలు ఉన్నట్లు పేర్కొంది. లష్కరే తోయిబాకు చెందిన ఫిర్దౌస్ అహ్మద్ భట్, హరూన్ రషీద్ గనాయ్‌తో పాటు మరికొందరినీ ఉగ్రవాదుల జాబితాలో చేర్చారు. వీరు ఆయుధాల సరఫరా, యువతను ఉగ్రవాదంలోకి ఆకర్షించడం, దాడులకు అవసరమైన లాజిస్టిక్ సహాయం అందించినట్లు ప్రభుత్వం తెలిపింది. 2019లో యూఏపీఏ సవరణల తర్వాత ఉగ్ర సంస్థలతో పాటు వ్యక్తులను కూడా నేరుగా ఉగ్రవాదులుగా ప్రకటించే అధికారం కేంద్రానికి లభించింది. అదే అధికారాన్ని వినియోగిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు హోం మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

# పోలీసుశాఖకు మీరు చేసిన సేవలు మరువలేనివి

**– జిల్లా ఎస్పీ పి.జగదీష్**

**– జిల్లాలో పదవీ విరమణ పొందిన 9 మంది పోలీసు అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ పి.జగదీష్ చేతుల మీదుగా సన్మానం**

**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం జూలై 4 :**పోలీస్ శాఖలో మీరు సుదీర్ఘంగా చేసిన సేవలు పోలీస్ శాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని మీ సేవలు మరువలేనివని రిటైర్డ్ అయిన తర్వాత సుఖ సంతోషాలతో జీవించాలని అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ఆకాంక్షించారు. అనంతపురం జిల్లా అనంతపురం నగరంలోని : పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ , పదవీ విరమణ పొందిన వారి నీ జిల్లా ఎస్పీ జగదీష్ ఘనంగా సన్మానించారువివరాలునాగప్ప ఎస్ ఐ గుత్తి పోలీస్ స్టేషన్ అంజాద్ అలీ, ఎస్ ఐ , పి.సి.ఆర్, జి.వి.నగేష్ , ఎస్సై, కె.మల్లికార్జున ఆర్ ఎస్ ఐ జిల్లా ఏ.ఆర్ వెంకటరెడ్డి, ఆర్ ఎస్ ఐ, జిల్లా ఏ.ఆర్ , డి.మహబూబ్ పీరా, ఏఎస్సై, జిల్లా స్పెషల్ బ్రాంచి, అమీర్ బాషా, ఏ.ఆర్ హెడ్ కానిస్టేబుల్ , బాలిరెడ్డి, ఏ.ఆర్ హెడ్ కానిస్టేబుల్ , వెంకటనారాయణ, నాల్గవ తరగతి ఉద్యోగి, అనంతపురం వీరిలో ఆర్ ఎస్ ఐ వెంకటరెడ్డి అందుబాటులో లేకపోవడంతో ఆయన మినహా మిగితా 8 మందికి ఎస్పీ గారి చేతుల మీదుగా సన్మానం జరిగింది.లి జిల్లా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ.. సుమారు 4 దశాబ్దాలు పాటు పోలీసుశాఖకు సేవలందించి రిటైర్డ్ అయిన 9 మంది పోలీసు అధికారులు, సిబ్బందికి అభినందనలు. మీకు సహకరించిన మీ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు. ఇక నుండీ ఇంటిల్లిపాది సుఖసంతోషాలతో ఉండాలని... ఆయు:రారోగ్యాలను ప్రసాదించాలని ఆకాంక్ష. సుదీర్ఘకాలం పాటు సేవలందించిన మిమ్మల్ని పోలీసుశాఖ మరువదు. ఎల్లవేళలా పోలీసుశాఖ అండగా ఉంటుంది.పాల్గొన్న వారు : అదనపు ఎస్పీలు ఎం.నాగభూషణం (పరిపాలన) ఇలియాస్ బాషా (ఏ.ఆర్), జిల్లా పోలీసు కార్యాలయం ఏ.ఓ రవిరాం నాయక్, ఆర్ ఐ పవన్ కుమార్ , బి సూపరింటెండెంట్ ప్రసాద్ , జిల్లా పోలీస్ అధికారుల సంఘం అడహాక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్ , లక్ష్మినారాయణ మరియు పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు, సిబ్బంది కుటుంబ సభ్యులు








# విద్యార్థులకు వినూత్న వ్యవసాయ పాఠాలు

**– నున్న షోఫీ హైస్కూల్ ఫీల్డ్ ట్రిప్ ద్వారా రైతు కష్టం, సాగు విధానాలపై ప్రత్యక్ష అవగాహన**

**అంకుశం న్యూస్ విజయవాడ జులై 4:** మండలం నున్నలోని షోఫీ హైస్కూల్ విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు వ్యవసాయంపై ప్రత్యక్ష అవగాహన కల్పించేందుకు వినూత్న ఫీల్డ్ ట్రిప్‌ను నిర్వహించింది. రాష్ట్రంలోనే అరుదుగా నిర్వహించే ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులను సమీపంలోని వ్యవసాయ పొలాలకు తీసుకెళ్లి స్థానిక రైతుల సహకారంతో పంటల సాగు విధానాలు, మొక్కల నాటడం, వాటి సంరక్షణ, పంటల పెంపకం వంటి అంశాలను క్షేత్రస్థాయిలో వివరించారు. పుస్తకాల్లో చదివిన విషయాలను ప్రత్యక్షంగా పరిశీలించే అవకాశం లభించడంతో విద్యార్థులు ఆసక్తిగా వ్యవసాయ పనులను తెలుసుకున్నారు. రైతుల శ్రమ, వ్యవసాయ ప్రాధాన్యత, ఆహారోత్పత్తిలో రైతుల పాత్రపై విద్యార్థుల్లో గౌరవభావం పెంపొందించేలా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అకడమిక్ ఇన్‌చార్జి డి. ప్రసన్న మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని వృత్తులపై అవగాహన కల్పించడం కూడా విద్యాసంస్థ బాధ్యతేనని అన్నారు. అందులో భాగంగానే వ్యవసాయ రంగాన్ని ప్రత్యక్షంగా పరిచయం చేసే ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో షోఫీ హైస్కూల్ కరస్పాండెంట్ వై. వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ డి. రవికుమార్, ఇన్‌చార్జి పామర్తి వాసంతి, ఉపాధ్యాయ బృందం పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమాన్ని తల్లిదండ్రులు, స్థానిక రైతులు అభినందించారు.





# రాయలసీమ ఇక ఇండస్ట్రియల్ హబ్

**– గంగంపల్లి గ్రామస్థులకు ఇళ్ల పట్టాల పంపిణీ**

**– ఆర్డీటీ సహకారంతో ఇళ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే సునీత చొరవ**

**అంకుశం న్యూస్ అనంతపురం జూలై 4:** రాయలసీమ అన్నది ఇక కరవు ప్రాంతం కాదని.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో పారిశ్రామిక హబ్ గా మారుతోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం నసనకోట పంచాయతీలోని గంగంపల్లి గ్రామస్థులకు ఆమె ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. వెంకటాపురంలోని క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో గంగంపల్లి గ్రామస్థులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు. మొత్తం 40మంది బిసి, మైనారిటీ కుటుంబాల వారికి ఒక్కొక్కరికి 3సెంట్ల ప్రకారం ఇంటి స్థలాల పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలన్న ఉద్దేశ్యంతో చాలా చోట్ల స్థలాల సేకరణ జరిగిందన్నారు. అయితే ఆ తర్వాత వైసీపీ ప్రభుత్వం రావడంతో అవన్నీ నిలిచిపోయాయన్నారు. ఐదేళ్లలో కబుర్లు చెప్పారు తప్ప.. ఎక్కడ ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇచ్చింది కానీ, ఇళ్లు నిర్మించింది కానీ లేదన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. చాలా చోట్ల ఈ ఇళ్ల పట్టాల పంపిణీ చేపట్టినట్టు తెలిపారు. ప్రస్తుతం గంగంపల్లి గ్రామంలో 40కుటుంబాల వారికి పట్టాలు ఇచ్చామన్నారు. అలాగే సుమారు 4లక్షల రూపాయల వ్యయంతో ఆర్డిటి సంస్థ వారు నూతన గృహాలను నిర్మించేందుకు ముందుకొచ్చారన్నారు. వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో ఇళ్ల పట్టాలు ఇచ్చినప్పటికీ కొందరు గృహాలు నిర్మించుకోలేదన్నారు. అలాంటి వారికి పట్టాలు రద్దయ్యే అవకాశం ఉందని.. వారు ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించాలని ఎమ్మెల్యే సునీత సూచించారు...





**రాయలసీమ రూపురేఖలు మారుతున్నాయి**

అత్యంత వెనుకబడిన రాయలసీమ రూపురేఖలు మార్చే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. జమ్మలమడుగు మండలం సున్నపురాళ్లపల్లెలో రూ.16,350 కోట్లతో నిర్మించనున్న రాయలసీమ స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులు ప్రారంభించడంపై ఆమె తన ఆనందాన్ని పంచుకున్నారు. రాయలసీమలో పంటలు సరిగా పండక, బీడు భూములు కనిపించేవన్నారు. హంద్రీనీవా రాకతో కొంత వరకు పరిస్థితులు మారాయన్నారు. కానీ కొన్ని ప్రాంతాల్లో ఇంకా కరవు ఛాయలు ఉన్నాయన్నారు. ఇలాంటి సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా చొరవ తీసుకుని రాయలసీమలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. రాష్ట్రానికి వచ్చే పరిశ్రమల్లో మూడోవంతు రాయలసీమ ప్రాంతాలకే తరలి వస్తున్నాయంటే సీమపై ముఖ్యమంత్రికి ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతోందన్నారు. రెండేళ్లలో రాయలసీమకు రూ.4.58 లక్షల కోట్ల పెట్టుబడులు 2.76 లక్షల ఉద్యోగాల కల్పనకు శ్రీకారం చుట్టారన్నారు. రాయలసీమ ప్రజల దశాబ్దాల ఆకాంక్ష ఉక్కు పరిశ్రమకు జే.ఎస్.డబ్ల్యూ సంస్థ పూర్తి గ్రీన్ ఎనర్జీతో మొదటి దశలోనే రూ.4500 కోట్ల పెట్టుబడితో నిర్మాణం జరుపుతోందని.. 2028 నాటికి పూర్తై రాయలసీమ యువతకు ఉపాధి కల్పించే లక్ష్యంతో ముందుకు వెళుతోందన్నారు. ఐదేళ్లలో రెండుసార్లు కడప ఉక్కు పరిశ్రమకు శంకుస్థాపన చేసిన జగన్.. కనీసం ప్రహరీ గోడ కూడా నిర్మించకుండా.. నేడు అంతా తన గొప్పేనని చెప్పుకుంటున్నారన్నారు. కేవలం పరిశ్రమలకే కాకుండా వ్యవసాయానికి కూడా తగిన ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. లక్ష కోట్లతో రాయలసీమను గ్లోబల్ హార్టీ కల్చర్ హబ్ గా మారుస్తున్నారన్నారు. డ్రిప్ ఇరిగేషన్లో రాయలసీమను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దారన్నారు. అలాగే సాగునీటి ప్రాజెక్టులను కూడా వేగవంతం చేశారన్నారు. ఈ ప్రభుత్వం రాయలసీమ అభివృద్ధి కోసం కట్టుబడి ఉందని చెప్పడానికి ఇంతకంటే నిదర్శనం ఏముంటుందని ఎమ్మెల్యే సునీత అన్నారు..

# ఎస్సీలకు 25 ఏళ్లపాటు ఉన్న భూ సమస్యల పరిష్కారంపై మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక దృష్టి..

**– రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్**



**అంకుశం న్యూస్ ఉరవకొండ జులై 04 :** ఉరవకొండ నియోజకవర్గంలో 1000 మంది ఎస్సీ లబ్ధిదారులకు 25 ఏళ్ల పాటు ఉన్న భూముల సమస్యలు పరిష్కారానికి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ప్రత్యేక దృష్టి పెట్టారు.ఉరవకొండ మండలం కౌకుంట్ల గ్రామంలోని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో శనివారం డిఆర్డీఏ పీడీ, ఐకెపి, అనుబంధ విభాగాల అధికారులతో మంత్రి పయ్యావుల కేశవ్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ఉరవకొండ నియోజకవర్గంలో 1000 మంది ఎస్సీ లబ్ధిదారులకు కొనుగోలు చేసిన భూముల సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.దాదాపు 25 సంవత్సరాల క్రితం, అప్పటి ప్రభుత్వ హయాంలో పయ్యావుల కేశవ్ గారి నేతృత్వంలో ఐకెపి మరియు ఎస్సీ కార్పొరేషన్ సంయుక్తంగా ఉరవకొండ నియోజకవర్గవ్యాప్తంగా దాదాపు 1000 మంది ఎస్సీ లబ్ధిదారులకు భూములను కొనుగోలు చేసి పంపిణీ చేయడం జరిగింది. ఆనాడు ఈ భూముల కొనుగోలుకు ఐకెపి నిధులు సమకూర్చింది. నిబంధనల ప్రకారం లబ్ధిదారులు ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించాల్సి ఉంది, కానీ వారు ఆ డబ్బును వెనక్కి కట్టలేదు. ఇటీవల జరిగిన ప్రభుత్వ భూమి రీ-సర్వేలో ఈ భూములన్నీ వన్-బీ (1బి) అడంగల్‌లో లబ్ధిదారులైన రైతుల పేర్ల మీద కాకుండా, తిరిగి ఐకెపి పేరు మీదకు మారిపోవడం జరిగింది. ఈ సమస్యకు ?పరిష్కారం దిశగా మంత్రి పయ్యావుల కేశవ్ అడుగులు వేస్తూ.. డిఆర్డీఏ, ఐకెపి, అనుబంధ విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు జరిగిన ఈ అన్యాయాన్ని మరియు సాంకేతిక సమస్యను పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు. భూములను తిరిగి ఆయా ఎస్సీ లబ్ధిదారుల పేర్ల మీదికే మార్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో ఉరవకొండ నియోజకవర్గ పరిధిలోని డిఆర్డీఏ పిడి శైలజ,ఏపీఎంలు,సీసీలు, పాల్గొన్నారు.

## కళ్యాణదుర్గం పీర్ల పండుగ లో ఘటన...



**అంకుశం న్యూస్, అనంతపురం,జూన్:4:** కళ్యాణదుర్గం రూరల్ మండలం, మాంద్రేవు గ్రామంలో జరిగిన ఘటన పీర్ల పండుగ సందర్భంగా మాంద్రేవు గ్రామంలో ఎస్సీ మాదిగ కులానికి చెందిన హెచ్. సంతోష్, ఎం. మోహన్ తో పాటు మరికొంతమంది యువకులు, మహిళలపై అదే గ్రామానికి చెందిన అగ్రకులానికి చెందిన బిసి బోయ సామాజిక వర్గానికి చెందిన దాదాపు 23 మంది దాడి చేసినట్లు సమాచారం అందింది. గాయపడిన బాధితులు అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చేరుకోగా, జిల్లా ఎస్సీ/ఎస్టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఉల్లికల్లు చిన్న పెద్దన్న గారు, డాక్టర్ గడ్డం ముత్యాలప్ప గారు ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించి, స్పృహ తప్పి ఉన్న వారికి వెంటనే వైద్య చికిత్స అందేలా చర్యలు తీసుకున్నారు. అనంతరం కళ్యాణదుర్గం డి.ఎస్.పి, ఆర్డీవో, సి ఐ , ఏ ఎస్ డబ్ల్యూ తో ఫోన్‌లో మాట్లాడి మాంద్రేవు గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా వెంటనే పోలీస్ పికెట్ ఏర్పాటు చేయాలని, దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.

## రంగా రాధా మిత్ర మండలి ఆధ్వర్యంలో ఘనంగారంగా జయంతి వేడుకలు



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై 04:** ఈతకోటలో ఘనంగా నిర్వహించిన జననేత వంగవీటి మోహన్ రంగా 79వ జయంతి వేడుకలు జరిగాయి ముందుగా విగ్రహానికి పూలమాలలు వేసి పుష్పాలతో నివాళులు అర్పించిన కాపు సంఘం నాయకులు, రంగాఅభిమానులు రావులపాలెంలో ఘనంగా నిర్వహించిన వంగవీటి జయంతి వేడుకలు పేద ప్రజల గుండెచప్పుడు నవ యువ సమాజ మార్గదర్శి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి విజయవాడ మాజీ శాసనసభ్యులు ప్రజా సేవకుడు జననేత వంగవీటి మోహన్ రంగా 79వ జయంతిని పురస్కరించుకుని మండలం పరిధిలోని ఈతకోట గ్రామంలో శనివారం నాడు కాపు సంఘం,రంగా రాధా మిత్ర మండలి ఆధ్వర్యంలో రంగా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలో పాత సెంటర్లోని సంత మార్కెట్ వద్దనున్న రంగా విగ్రహానికి కాపు సంఘం నాయకులు. అభిమానులు పూలమాలలు వేసి పుష్పాలతో ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పేద ప్రజల ఇళ్ల పట్టాల కోసం ప్రజా పోరాటం చేస్తూ తన ప్రాణాలను అర్పించిన మహానాయకుడు వంగవీటి మోహన్ రంగా అని పలువురు కొనియాడారు. ఆయన మన మధ్య లేకపోయినా జనం గుండెల్లో స్థిరస్థాయిగా జీవించే ఉన్నారన్నారు రంగా ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు.

ఈ కార్యక్రమంలో జనిపిరెడ్డి వెంకట సురేష్. గంధ్రోతు వీరగోవిందరావు. గంధ్రోతు దుర్గాసురేష్ జనిపిరెడ్డి మణికంఠ. గంధ్రోతు రాముడు. నాగిరెడ్డి రామకృష్ణ.జనిపిరెడ్డి పట్టాభి. మోటూరి రాముడు. జనిపిరెడ్డి సత్తిబాబు. గంధ్రోతు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన బోయ గిరిజమ్మ.



**అంకుశం న్యూస్, అనంతపురం, జూన్ : 4:** భారత స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 129వ జయంతి వేడుకలు అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ (జడ్పీ) ప్రధాన సమావేశ మందిరంలో శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ గారు, అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ గారు మాట్లాడుతూ, బ్రిటీష్ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, గిరిజనుల హక్కుల కోసం సాయుధ పోరాటం చేసిన అజాతశత్రువు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. కేవలం 27 ఏళ్ల చిన్న వయసులోనే దేశం కోసం తన ప్రాణాలను పణంగా పెట్టి, తెలుగుజాతి పౌరుషాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహానీయుడని పేర్కొన్నారు. "మన్యం ప్రజల గుండెల్లో విప్లవ జ్యోతిని వెలిగించిన అల్లూరి త్యాగం, ధైర్యం, దేశభక్తి యావత్ భారత జాతికి ఎప్పటికీ చిరస్మరణీయం. ఆయన ఆశయాలను, పోరాట పటిమను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్యాలయ ప్రాంగణంలో ప్లాస్టిక్ రహిత పాలన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీమతి విజయలక్ష్మి గారు, ఎంపీడీఓ లు, కార్యాలయ పరిపాలనాధికారులు మరియు సిబ్బంది పాల్గొని విప్లవ వీరుడికి అంజలి ఘటించారు.

## జనసేన పార్టీ సాధకుల సమాచార సేకరణలో భాగంగా అప్లికేషన్లు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే బత్తుల

**బలమైన సంస్థాగత నిర్మాణమే జనసేన పార్టీకి బలమైన పునాది**

**రేపటితో ముగియనున్న దరఖాస్తుల స్వీకరణ**






**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై 04:** జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వినూత్న ఆలోచనకు అనుగుణంగా చేపట్టిన కార్యక్రమం విజయవంతంగా పూర్తిచేయడంలోబాగంగా ఏలూరు పార్లమెంట్ లో జనసేన పార్టీ నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఉదయం నుండి పార్లమెంట్ పరిశీలకులు, రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ నేతృత్వంలోని 28 మంది సభ్యుల బృందం ఏలూరు నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకుల నుండి దరఖాస్తుల స్వీకరణ అత్యంత ఉత్సాహంగా జరుగుతుందని పార్టీ కమిటీల్లో బాధ్యతలు తీసుకుని పార్టీ కోసం పనిచేసేందుకు సిద్ధంగా ఉన్న నాయకులు, జనసైనికుల నుండి ఇప్పటివరకు సేకరించిదరఖాస్తులు పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి అందించినట్లు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తెలిపారు.

# “సర్ “డిజిటలైజేషన్ లో అలసత్వం ప్రదర్శించవద్దు.

**- అన్ని రాజకీయ పార్టీ శ్రేణులు సహకరించాలి...**

**- జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్**

**అంకుశం న్యూస్అనంతపురం, జూలై 04:** అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలోఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ (సర్)ను గడువులోగా పూర్తి చేయాలని క్షేత్రస్థాయి విధుల్లో ఎలాంటి అలసత్వం ప్రదర్శించవద్దని , అన్ని పార్టీల ప్రతినిధులు ఈ ప్రక్రియకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ తెలిపారు. శనివారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి జిల్లావ్యాప్తంగా ప్రస్తుతం జరుగుతున్న సర్ ప్రక్రియ పై పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో బి ఎల్ ఓ లు తమ పనితీరును మెరుగు పరుచుకొని ఓటర్ల జాబితా సవరణలో ఎటువంటి లోపాలు అవకతవకలు లేకుండా చూడాలని అన్ని రాజకీయ పార్టీలను సమానంగా పరిగణించి చట్టాలు నిబంధనలకు లోబడి పని చేయాలని స్పష్టం చేశారు. పూర్తి పారదర్శకంగా నిష్పక్షపాతంగా అప్పగించిన విధులను నిర్వర్తించాలని పేర్కొన్నారు. నిబంధనలు అతిక్రమించి అక్రమాలకు పాల్పడిన అనధికారికంగా ఓట్లను తొలగించిన ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రతి ఇంటిని సందర్శించి ఎన్రోల్మెంట్ ఫారాలను అందజేయడంతో పాటు పాత ఓటర్ల జాబితాలో నమోదైన చిరునామాలో ఓటరు లేకపోతే వారి కొత్త చిరునామా వివరాలను సేకరించి నమోదు చేయాలని సూచించారు. ప్రజలు కూడా ప్రభుత్వ అవకాశాలను సద్విని యోగంచేసుకో వాలని ప్రతి ఓటరు భాగస్వామ్యం కావాలని



అలాగే ఆయా వార్డుల బిఎల్ ఏలు ఇన్చార్జిలు బిఎల్ఓకు కలిసి ఈ ప్రక్రియ పూర్తి చేసే విధంగా సహకరించాలని కోరారు. సర్ ప్రక్రియపై ప్రజల్లో ఉన్న సందేహాలను నివృత్తి చేసి మరింతగా అవగాహన కల్పించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు నమోదు అయ్యేలా చూడాలని ఎవరు కూడా ఓటు కోల్పోకుండా జాగ్రత్త చర్యలు తీసుకొని సర్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. సేకరించిన ప్రతిఫరాన్ని వెంటనే డిజిటలైజేషన్ చేయాలని జిల్లా కలెక్టర్ బిఎల్ఓ లను ఆదేశించారు. గడువు సమీపిస్తున్నందున రోజువారీగా లక్ష్యాలను పెంచుకొని ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఎనిమరేషన్ ఫారాలను పెండింగ్లో ఉంచకుండా ఓటర్ వద్ద డిజిటలైజేషన్ పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. మిగిలి ఉన్న ఫారాలను రాజకీయ పార్టీల బిఎల్ఎ లతో సమన్వయం చేసుకొని వెంటనే పంపిణీ చేయాలన్నారు వెనుకబడిన కేంద్రాలపై సూపర్వైజర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. మొత్తం 20 38 5 2 7 మంది ఓటర్లకు గాను నేటికీ 81 69 81 దాకా డిజిటల్ జరిగిందన్నారు.



రేపటి రోజున ప్రత్యేకంగా ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్లి ఈ ప్రక్రియలో భాగస్వామ్యం చేసే విధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. కొన్నిచోట్ల ఆయా పార్టీలు బిఎల్ఏ లోను ఇంతవరకు నియమించలేదని వెంటనే ఆయా కేంద్రాల్లో బిఎల్ఏ లను నియమించాలని తెలిపారు. అనంతరం పలువురు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో కొంతమంది బి ఎల్ ఓ లు సక్రమంగా పనిచేయడం లేదని జిల్లా కలెక్టర్ దృష్టికి తెలుపగా దీనిపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ అలాంటి వారి వివరాలు ఇస్తే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మాలోలఎన్నికల విభాగం డిప్యూటీ తాసిల్దార్ కనకరాజు ,ఎస్.ఎ. శామ్యూల్ బెంజిమెన్, టిడిపి పార్టీ తరఫున నారాయణస్వామి, బిజెపి రాష్ట్ర నాయకులు శ్రీనివాసులు,ఈశ్వర ప్రసాద్, వైయస్సార్సీపి సోమశేఖర్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, ఇండియన్ కాంగ్రెస్ ఇమామ్, ఆప్ మసూద్ వలి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యసాధనలో ముందుండాలి

**- కదిరిలో డిస్ట్రిక్ట్ స్టడీ సర్కిల్” ప్రారంభించిన జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్**

**- జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్**

**అంకుశం న్యూస్ కదిరి,జూలై,4:** కదిరి పట్టణంలోని ఉచీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన ‘వివేకానంద యూత్ డిస్ట్రిక్ట్ స్టడీ సర్కిల్’ను శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మరియు కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ శనివారం లాంఛనంగా ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగ యువత భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ఒక అద్భుతమైన వేదికగా ‘స్వామి వివేకానంద డిస్ట్రిక్ట్ స్టడీ సర్కిల్’ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. కదిరి నరసింహస్వామి వారి ఆశీస్సులతో ఈరోజు ఈ మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం పట్ల కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ గారు ఎంతో సానుకూలంగా స్పందించి, ఎటువంటి సంకోచం లేకుండా తక్షణమే కార్యరూపం దాల్చడానికి సహకరించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు.యువతకు ఐఏఎస్ కంటే ఐపీఎస్ అధికారులన్నా, పోలీస్ డ్రెస్ అన్నా ఒక రకమైన ఫైర్, మోటివేషన్ ఉంటాయి. అందుకే అభ్యర్థుల్లో మరింత ఉత్సాహం నింపేందుకు మన ఎస్పీ గారిని కూడా ఈ కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగింది.ఈ స్టడీ సర్కిల్ ఏర్పాటు కోసం మొదటి నుండి సమన్వయం చేసిన డిస్ట్రిక్ట్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ హరి, అలాగే పనులను మరింత వేగవంతం చేసిన డిస్ట్రిక్ట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ రాజేంద్రలతో కూడిన స్టడీ సర్కిల్ బృందానికి ప్రత్యేక అభినందనలు.ప్రస్తుతం సమాజంలో యువతను చదువుకు దూరం చేసే ఎక్స్టర్నల్ ఫోర్సెస్ (మిత్రులు, చాటింగ్, టీవీ, సినిమాలు, మొబైల్ ఫోన్లు) ఎక్కువగా ఉన్నాయి. ఇలాంటి డిస్ట్రాక్షన్స్ వల్ల కెరీర్ మౌల్డ్ చేసుకునే సమయాన్ని వృథా చేసుకుంటే భవిష్యత్తులో బాధపడాల్సి వస్తుంది. కాబట్టి సరైన సమయంలో సరైన ప్లాట్ఫారమ్ను ఉపయోగించుకోవాలన్నారు. అన్ని పోటీ పరీక్షలకు ఉపయోగపడేలా టెన్త్ క్లాస్ నుండి డిగ్రీ పూర్తయిన వారి వరకు నిరంతరం నోటిఫికేషన్లు వస్తూనే ఉంటాయి. అన్ని పోటీ పరీక్షల్లోనూ కామన్గా ఉండే జనరల్ నాలెడ్జ్, జనరల్



ఎబిలిటీ, కరెంట్ అఫైర్స్, జనరల్ మ్యాథమెటిక్స్, రీజనింగ్, జనరల్ ఇంగ్లీష్ అంశాలపై ఇక్కడ శిక్షణ ఉంటుంది. గ్రూప్-2 లాంటి పరీక్షల కోసం ఎకానమీ, హిస్టరీ, సివిక్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ వంటి సబ్జెక్ట్ స్పెషలిస్ట్ క్లాసులు కూడా ఉంటాయి.ఈ కోచింగ్ సెంటర్లో పూర్తి ఇంటర్నెట్ సౌకర్యంతో పాటు IFP ప్యానెల్ ద్వారా లైవ్ క్లాసెస్ మరియు ప్రీ-రికార్డెడ్ క్లాసెస్ అందుబాటులో ఉంటాయి. అంతేకాకుండా విద్యార్థుల నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోవడానికి వీలుగా AI (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) బేస్డ్ అడాప్టివ్ మాక్ టెస్ట్ల సదుపాయాన్ని కూడా కల్పించాము.భారతదేశంలో ప్రతి యువకుడికి స్వామి వివేకానంద ఒక రోల్ మోడల్. అందుకే ఆయన జన్మదినమైన జనవరి 12ను మనం ‘నేషనల్ యూత్ డే’గా జరుపుకుంటాము. జీవితంలో భయం వేసినా, ఓడిపోతున్నామనే భావన వచ్చినా వివేకానందుడిని స్మరిస్తే గుండెల్లో ధైర్యం పెరుగుతుంది. ఎన్ని అడ్డంకులు ఎదురైనా నిర్భయత్వంతో ముందడుగు వేయాలన్నదే ఆయన బోధన.ఈ స్టడీ సర్కిల్ ద్వారా కల్పించిన ఈ గొప్ప అవకాశాన్ని నిరుద్యోగ యువత, విద్యార్థులందరూ గరిష్టంగా ఉపయోగించుకుని తమ కెరీర్ను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులకు, పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులకు పలు కీలక సూచనలు చేశారు.పోటీ పరీక్షల్లో విజయం సాధించడానికి కేవలం కష్టపడడమే కాకుండా, సరైన ప్రణాళికతో కూడిన స్మార్ట్ వర్క్ అవసరమని పిలుపునిచ్చారు.గతంలో ఇలాంటి ఉచిత కోచింగ్, స్టడీ సెంటర్ల సౌకర్యాలు ఉండేవి కావని, ప్రస్తుతం ఏసీ, లైబ్రరీ, కంప్యూటర్ స్క్రీన్లు వంటి ఆధునిక వసతులతో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని అభ్యర్థులు పూర్తిగా ఉపయోగించుకోవాలని కోరారు.సివిల్స్ లేదా ఇతర పోటీ పరీక్షల ప్రిపరేషన్ కోసం



ఢిల్లీ, హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేదని, సొంత ఊరిలోనే ఉంటూ ల్యాప్టాప్, ఇంటర్నెట్ సహాయంతో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని భరోసా ఇచ్చారు.విద్యార్థులు నిరంతరం ఈ స్టడీ సర్కిల్ను ఉపయోగిస్తూ ఉంటే, రాబోయే రోజుల్లో తాము, జిల్లా కలెక్టర్ స్వయంగా వచ్చి పరీక్షలకు ఎలా ప్రిపేర్ అవ్వాలనే అంశాలపై ఇంటరాక్షన్ క్లాసులు నిర్వహిస్తామని తెలిపారు. గాండ్లపెంట, ఎన్పీ కుంట, తనకల్లు వంటి పరిసర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు ప్రభుత్వ ఉచిత బస్సు సౌకర్యం కూడా ఉందని, దీనిని సిన్సియర్ గా చదువుకునే ప్రతి ఒక్కరూ వాడుకోవాలని ఎస్పీ సూచించారు.

కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థులు తమ జీవితంలో ఒక స్పష్టమైన అవగాహన, లక్ష్యంతో ముందుకు సాగాలని కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ పిలుపునిచ్చారు. సివిల్ సర్వీసెస్ వంటి ఉన్నత లక్ష్యాల వైపు అడుగులు వేస్తున్న విద్యార్థుల్లోని ఆత్మవిశ్వాసాన్ని ఆయన అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఇంతటి అద్భుతమైన వేదికను, మధ్యాహ్న భోజన వసతిని కల్పించిన జిల్లా కలెక్టర్ చొరవను ఆయన మనస్ఫూర్తిగా శ్లాఘించారు. ఈ స్టడీ సర్కిల్ ఫలితాలను బట్టి, రాబోయే రోజుల్లో గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు సైతం లబ్ధి చేకూర్చేలా మండల స్థాయిలోనూ వీటిని ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యే ప్రకటించారు. విద్యార్థులు చదువుపైనే ఏకాగ్రత ఉంచి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమం లో కదిరి ఆర్డీఓ కలావతి,కదిరిమున్సిపల్ కమిషనర్,బిసి సంక్షేమ అధికారి రాజేంద్ర కుమార్ రెడ్డి,ఎస్సి సంక్షేమ అధికారి రెడ్డి బాలాజీ,డిఇఓ క్రిస్టప్ప,స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ హరికృష్ణ,కదిరి తహశీల్దార్ రెడ్డి శేఖర్,విద్యార్థులు తధితరులు పాల్గొన్నారు.

# రామచంద్రపురం మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి సుభాష్





**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూలై 04:** రామచంద్రపురం మున్సిపాలిటీ పరిధిలో రహదారుల అభివృద్ధి, పట్టణ సుందరీకరణలో భాగంగా సెంట్రల్ డివైడర్ నిర్మాణం, సీసీ రోడ్ల నిర్మాణం వంటి ప్రజలకు ఉపయోగపడే ఐదు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.

ఆర్టీసీ బస్టాండ్ ఇన్గేట్ నుంచి రాజగోపాల్ సెంటర్ వరకు రూ. 15.45 లక్షలుసెంట్రల్ డివైడర్ నిర్మాణానికి,2వ వార్డులో కొత్తూరు రోడ్డులో రూ. 8.00 లక్షలు తో సీసీ రోడ్డు నిర్మాణానికి,28వ వార్డులో చింతపల్లి సురన్న నగర్లో రూ. 10.00లక్షలురూపాయలుతోసీసీ రోడ్డు నిర్మాణానికి, 28వ వార్డులో శ్రీ సిటీ లేఅవుట్ వరకు రూ. 24.90 లక్షలు తో సీసీ రోడ్డు నిర్మాణానికి,15వ వార్డులో లలితా నగర్ పార్కు సమీపంలో రూ. 15.15 లక్షలుతోసీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుడుతూ శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ... రామచంద్రపురం పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. ప్రజలకు మెరుగైన రహదారులు, మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతతో, నిర్దేశిత గడువులో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. గత రెండేళ్లలో రామచంద్రపురం పట్టణంలో రూ. 50 కోట్లకు పైగా నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టామని వెల్లడించారు. రానున్న ఆరు మాసాల్లో మరిన్ని నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నేత వాసంశెట్టి సత్యం, మున్సిపల్ కమిషనర్ కెవిఆర్ఆర్ రాజు, మున్సిపల్ డి ఈ శ్రీకాంత్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవల్లి శివ, అధికారులు కూటమి పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పశువుల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారు, జనసేన ఇన్చార్జిశ్రీనివాస్



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై 04:** వానపల్లి లో ఆశాజ్యోతి (యూఎస్ బేస్డ్) స్వచ్ఛంద సేవా సంస్థ నిధులు రూ. 15 లక్షలతో చేపట్టిన పశువుల ఆసుపత్రికి నిర్మాణానికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, కొత్తపేట జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ తో కలిసి శనివారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆశాజ్యోతి స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి బండారు సత్య పల్లంరాజు ం/శీ సాయన్నను ఎమ్మెల్యే అభినందించారు. ఆశాజ్యోతి స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధిని దుశ్శాలువ కప్పి సత్కరించి అభినందించారు.

## వంగవీటి మోహన రంగా జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వేగుళ్ళ



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై 04:** మండపేట పట్టణ టీడీపీ అధ్యక్షులు మత్స నాగబాబు ఆధ్వర్యంలో వంగవీటి జయంతి వేడుకలు మండపేట లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగుళ్ళ ముఖ్య అతిధిగా పాల్గొని ఎన్.టి.ఆర్ సెంటర్ లో ఉన్న రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏదో ఒక వర్గానికే కాకుండా అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప నాయకుడని సమాజంలోని అణగారిన, పేద వర్గాల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహోన్నత ప్రజా నాయకుడు రంగా అని కొనియాడారు. రంగా చూపిన సేవా మార్గంలో మనమంతా నడవాలని సూచించారు. సమాజ శ్రేయస్సు కోసం ఆయన చేసిన కృషి ఎందరికో ఆదర్శనీయమని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆయన నిరంతరం తపించేవారని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం అందరికీ స్వీట్లు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గడి రాంబాబు, యలమంచిలి శ్రీను, గనిశెట్టి బాబి, మద్దాల శ్రీనువాసు, కాశిన కాశీ విశ్వనాధం, పాలచర్ల శిరీష్, పుచ్చకాయల సత్యన్నారాయణ, చింతల శ్రీను, చింతలపూడి సత్తిబాబు, గుండు తాతరాజు, పెదపాటి సత్తిబాబు, తీగిరెడ్డి ప్రశాంత్, ఆకుల సత్తిబాబు, గున్నా శ్రీను, పిల్లా గణపతి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీలకు 25 ఏళ్లపాటు ఉన్న భూ సమస్యల పరిష్కారంపై మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక దృష్టి..

**- రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్**



**అంకుశం న్యూస్ ఉరవకొండ జులై 04 :**ఉరవకొండ నియోజకవర్గంలో 1000 మంది ఎస్సీ లబ్ధిదారులకు 25 ఏళ్ల పాటు ఉన్న భూముల సమస్యలు పరిష్కారానికి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ప్రత్యేక దృష్టి పెట్టారు.ఉరవకొండ మండలం కౌకుంట్ల గ్రామంలోని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో శనివారం డిఆర్డీఏ పీడీ, ఐకెపి, అనుబంధ విభాగాల అధికారులతో మంత్రి పయ్యావుల కేశవ్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ఉరవకొండ నియోజకవర్గంలో 1000 మంది ఎస్సీ లబ్ధిదారులకు కొనుగోలు చేసిన భూముల సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.దాదాపు 25 సంవత్సరాల క్రితం, అప్పటి ప్రభుత్వ హయాంలో పయ్యావుల కేశవ్ గారి నేతృత్వంలో ఐకెపి మరియు ఎస్సీ కార్పొరేషన్ సంయుక్తంగా ఉరవకొండ నియోజకవర్గవ్యాప్తంగా దాదాపు 1000 మంది ఎస్సీ లబ్ధిదారులకు భూములను కొనుగోలు చేసి పంపిణీ చేయడం జరిగింది. ఆనాడు ఈ భూముల కొనుగోలుకు ఐకెపి నిధులు సమకూర్చింది. నిబంధనల ప్రకారం లబ్ధిదారులు ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించాల్సి ఉంది, కానీ వారు ఆ డబ్బును వెనక్కి కట్టలేదు. ఇటీవల జరిగిన ప్రభుత్వ భూమి రీ-సర్వేలో ఈ భూములన్నీ వన్-బీ (1బి) అడంగల్లో లబ్ధిదారులైన రైతుల పేర్ల మీద కాకుండా, తిరిగి ఐకెపి పేరు మీదకు మారిపోవడం జరిగింది. ఈ సమస్యకు ?పరిష్కారం దిశగా మంత్రి పయ్యావుల కేశవ్ అడుగులు వేస్తూ.. డిఆర్డీఏ, ఐకెపి, అనుబంధ విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు జరిగిన ఈ అన్యాయాన్ని మరియు సాంకేతిక సమస్యను పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు. భూములను తిరిగి ఆయా ఎస్సీ లబ్ధిదారుల పేర్ల మీదికే మార్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో ఉరవకొండ నియోజకవర్గ పరిధిలోని డిఆర్డీఏ పిడి శైలజ,ఏపీఎంలు,సీసీలు, పాల్గొన్నారు.

## ఘనంగా విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి




**- వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్..**

**అంకుశం న్యూస్,అనంతపురం, జూన్ : 4 :**అనంతపురం జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మన్యం వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ముఖ్య అతిథిగా హాజరై అల్లూరి సీతారామరాజు సేవలను స్మరించుకున్నారు. అలాగే ఏపీ స్టేట్ ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప, వివిధ గిరిజన సంఘాల నాయకులు, అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు అల్లూరి సీతారామరాజు గారి త్యాగాలను కొనియాడుతూ, ఆయన చూపిన మార్గాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు.